RNI-TELTEL/2017/72695

31 అక్టోబర్ 2022

# శుభ తెలంగాణ

సోమవారం| మేడ్చల్

సంపుటి : 5, సంచిక :243

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను....

శుభ తెలంగాణ దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.8142325167

# ఒళ్లు మరిచి ఓటేస్తే..
# ఇల్లు కాలిపోతది

## మునుగోడు నియోజకవర్గానికి వచ్చిన సీఎం కేసీఆర్

## చండూరులో టీఆర్ఎస్ రణభేరి సభ

## బీజేపీపై నిప్పులు చెరిగిన కేసీఆర్



**నల్లగొండ :** ఓటు అనేది మన తల రాత రాసుకునే గొప్ప ఆయుధం. అది అలవోకగా వేస్తే, ఒళ్లు మరిచి ఓటేస్తే.. ఇల్లు కాలిపోతది. చాలా జాగ్రత్తగా ఆలోచించి.. మంచి, చెడు ఆలోచించి వేయాలి. బతుకులు, మునుగోడు బాగుపడుతాయి. తెలంగాణ, భారతదేశం కూడా బాగుపడ్తది. ఎవరో చెప్పారని, మర్యాద చేశారని, డ్యాన్స్ చేస్తే మంచిగ అనిపించిందని ఓటేస్తే ప్రమాదం వస్తది అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. చండూరు మండలం బంగారిగడ్డలో నిర్వహించిన టీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఈ మునుగోడు ఉప ఎన్నిక అవసరం లేకుండానే వచ్చింది. ఈ ఉప ఎన్నిక ఫలితం ఎప్పుడో తేల్చేశారు అది కూడా తెలుసు. నేను కొత్తగా చెప్పడానికి ఏం లేదు. మీకు అన్ని విషయాలు తెలుసు. ఒక నాలుగు విషయాలు చెప్పాలని చెప్పి ఇక్కడికి వచ్చాను. ఎలక్షన్లు వస్తాయి. ఎన్నికలు రాగానే ఏందో ఏమో మాయరోగం పట్టుకుంటుంది. గత్తర గత్తర లొల్లి లొల్లి ఉంటది. కొందరైతే గజం ఎత్తున గాల్లోనే నడుస్తున్నారు. విచిత్ర వేషాధారులు, అనేక పార్టీలు వస్తాయి. ప్రజలకు మనకెందుకు ఉండాలి. నేను చెప్పిన మాటలు జాగ్రత్తగా వినండి. చేతులెత్తి దండం పెట్టి చెబుతున్నాను. ఈ మాటలను ఇక్కడనే వదిలేసి వెళ్లిపోవద్దు. మీ ఊరెల్లిన తర్వాత చర్చ చేసి నిజానిజాలు తేల్చాలి. ఓటు అనేది మన తల రాత రాసుకునే గొప్ప ఆయుధం. అది అలవోకగా వేస్తే.. ఒళ్లు మరిచి ఓటేస్తే.. ఇల్లు కాలిపోతది. చాలా జాగ్రత్తగా ఆలోచించి.. మంచి, చెడు ఆలోచించి వేయాలి. బతుకులు, మునుగోడు బాగుపడుతాయి. తెలంగాణ, భారతదేశం కూడా బాగుపడ్తది. ఎవరో చెప్పారని, మర్యాద చేశారని, డ్యాన్స్ చేస్తే మంచిగ అనిపించిందని ఓటేస్తే ప్రమాదం వస్తది. దేశంలో ఉన్నది ప్రజాస్వామ్యం. ఈ దేశంలో ఏం జరుగుతుందో మనసు విప్పి ఆలోచించాలి. ఓటు వేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఆలోచించాలి. కరిచే పాము అని చెప్పి మెడలో వేసుకుంటామా? ఆలోచించాలి. దేశంలో చైతన్యం రానంత వరకు దుర్మార్గ రాజకీయాలు కొనసాగుతాయి. దోపిడీదారులు మాయమాటలు చెప్పి మోసం చేస్తారని కేసీఆర్ సూచించారు.

## వడోదరలో విమానాల తయారీ ప్లాంట్?
# కు మోడీ శంకుస్థాపన



త్వరలో మేకిన్ ఇండియా ట్యాగ్ తో తయారు చేయబడిన విమానాలు అందుబాటులోకి వస్తాయని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. గుజరాత్ లో తయారు చేయబడే విమానాలు సైన్యానికి కొత్త శక్తిని అందించడమే కాకుండా..విమానాల తయారీలో కొత్త నిర్మాణ వ్యవస్థను కూడా అభివృద్ధి చేస్తాయన్నారు. గుజరాత్ లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ. వడోదరలో సీ -- 295 విమానాల తయారీ ప్లాంట్ కు శంకుస్థాపన చేశారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నరంగంలో విమానయాన రంగం ఒకటని మోడీ తెలిపారు. త్వరలో ఎయిర్ ట్రాఫిక్ పరంగా టాప్ 3 దేశాల జాబితాలోకి భారత్ ప్రవేశించబోతోందన్నారు. రాబోయే పదేండ్లల్లో దేశానికి 2 వేలకుపైగా కార్గో విమానాలు అవసరమవుతాయని మోడీ వెల్లడించారు.



## నేను జారిపడబోతే రాహుల్ గాంధీ నా చేయి పట్టుకున్నారు

- భారత్ జోడో యాత్ర చేపట్టిన రాహుల్
- తెలంగాణలో ప్రవేశించిన పాదయాత్ర
- మహబూబ్ నగర్ జిల్లాలో యాత్రలో పాల్గొన్న పూనమ్ కౌర్
- రాహుల్ తో పూనమ్ ఫొటో వైరల్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణలో కొనసాగుతుండగా, ఈ యాత్రలో టాలీవుడ్ నటి పూనమ్ కౌర్ కూడా పాల్గొన్నారు. పాదయాత్రలో రాహుల్ గాంధీ... పూనమ్ కౌర్ చేయి పట్టుకుని నడవడం వైరల్ అయింది. దీనిపై బీజేపీ నేత ప్రీతి గాంధీ స్పందిస్తూ... ముత్తాత అడుగుజాడల్లోనే నడుస్తున్నాడు అంటూ వ్యంగ్యం ప్రదర్శించారు. ఈ వ్యాఖ్యలపై పూనమ్ కౌర్ స్పందించారు. ఇది చాలా అవమానకరం అని పేర్కొన్నారు. నేను జారిపడబోతే రాహుల్ గాంధీ నా చేయి పట్టుకున్నారు అని స్పష్టం చేశారు. అటు, ప్రీతి గాంధీ ట్వీట్ పై నెటిజన్లు తీవ్రంగా స్పందించారు. మోదీ మహిళలతో ఉన్న ఫొటోలను పోస్టు చేసి ప్రీతికి కౌంటర్ ఇచ్చారు.

## మునుగోడు ప్రజలను మోసం చేయాలనుకుంటున్నారు



టీఆర్ఎస్, బీజేపీలు అధికార, ధన బలంతో ఉప ఎన్నికలు గెలవాలనుకుంటున్నాయని మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి మండిపడ్డారు. హైదరాబాద్ మన్నెగూడలోని వేదా కన్వెన్షన్ హాల్లో మునుగోడు నియోజకవర్గ ఓటర్ల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్వాయి స్రవంతి మాట్లాడారు. ఆత్మాభిమానం పేరుతో మునుగోడు ప్రజలను మోసం చేయాలనుకుంటున్నారని స్రవంతి విమర్శించారు. టీఆర్ఎస్ అభ్యర్థి ఎక్కడున్నాడో..ఏం మాట్లాడుతున్నాడో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. అభివృద్ధి చేశామంటున్న టీఆర్ఎస్ నేతలు.. ఎందుకు కౌరవ సైన్యాన్ని దించారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# జీవో 51ను ఇన్నాళ్లు ఎందుకు దాచిపెట్టారు..?



**నల్గొండ :** మునుగోడు అభివృద్ధిపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన సవాల్ కు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమా అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ప్రశ్నించారు. మునుగోడుకు ఎన్ని నిధులిచ్చారో సభలో సీఎం కేసీఆర్ చెప్పాలన్నారు. కేసీఆర్ బిడ్డపై ఆరోపణలతోనే సీబీఐకి నో ఎంట్రీ జీవో ఇచ్చారని ఆరోపించారు. కేసీఆర్ ఇప్పటి వరకు 36 మందిని టీఆర్ఎస్ లో చేర్చుకున్నారని మండిపడ్డారు. నలుగురు ఎమ్మెల్యేలను చండూరు సభకు కేసీఆర్ తీసుకొస్తారని బండి సంజయ్ కామెంట్ చేశారు.

కేసీఆర్ తప్పు చేయకుంటే.. సీబీఐకి ఎందుకు భయపడుతున్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ప్రశ్నించారు. జీవో 51ని విడుదల చేసి ఇన్ని రోజులు ఎందుకు దాచిపెట్టారో చెప్పాలన్నారు. రాష్ట్రాన్ని దోచుకోకపోతే సీబీఐ అంటే ఎందుకు భయం అన్నారు. కేసీఆర్ ఎక్కడ ఉన్నా బయటికి తీసుకొస్తామన్నారు.

# మునుగోడులో కేఏ పాల్ వెరైటీ ప్రచారం



**యాదాద్రి భువనగిరి జిల్లా:** మునుగోడు ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ప్రతిరోజు సామాన్యులలో ఒకడిలా రకరకాల వేషధారణలలో కనిపిస్తూ వెరైటీగా ప్రచారం చేస్తున్నారు. ఒక రోజు డ్యాన్సులు చేస్తూ.. సైకిల్ తొక్కుతూ.. చేనులో పత్తి ఏరుతూ.. స్కూల్ పిల్లలకు గాలిలో ముద్దులు పెడుతూ.. బాయ్ బాయ్ చెప్పి ఓట్లు అడిగి అందరి దృష్టిని ఆకర్షించిన కేఏ పాల్ ఇవాళ గొర్రెల కాపరి వేషధారణలో కనిపించారు. ప్రత్యేక శైలి మాటతీరుతో ప్రత్యేకతను చాటుకునే కేఏ పాల్ ఇవాళ గొర్రెల కాపరిలా ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలు టీఆర్ఎస్ పాలనలో కష్టాలు పడుతున్నారని.. గొర్రెల కాపరులకు సైతం

-మిగతా 2లో

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..
# రాష్ట్రంలో సీబీఐకి నో ఎంట్రీ

- నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం
- గతంలో ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకుంది
- ఆగస్టు 30న జారీ చేసిన జీవో 51 తాజాగా వెలుగులోకి

రాష్ట్రంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సీబీఐ) దర్యాప్తునకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీబీఐకి గతంలో ఇచ్చిన జనరల్ కన్సెంట్ ను ఉపసంహరించుకుంది. దీనికి సంబంధించి గతంలో ఇచ్చిన సమ్మతిని ఉపసంహరించుకుంటూ జీవో 51ను ఆగస్టు 30న జారీ చేసింది.

-మిగతా 2లో

# రేపిస్టులకు దండలేసి ఊరేగించిన చరిత్ర బీజేపీది..
# షా చెప్పులు మోసిన చేతులతో దేవుడ్ని తాకుతారా

- యాదగిరిగుట్టలో సంప్రోక్షణ చేయాలన్న కేటీఆర్
- ప్రమాణాలతో సమస్యలు పరిష్కారమైతే కోర్టులు, చట్టాలు ఎందుకని ప్రశ్న
- సందర్భాన్ని బట్టి కేసీఆర్ స్పందిస్తారన్న కేటీఆర్



రేపిస్టులకు దండలేసి ఊరేగించిన ఘన చరిత్ర బీజేపీదని, అలాంటి వారు చేసే ప్రమాణాలకు విలువ ఏమి ఉంటుందని తెలంగాణ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో దొంగ ఎవరో, దొర ఎవరో ఇప్పటికే ప్రజలకు అర్థమైందన్న ఆయన ఈ విషయంలో ఇప్పుడు ఏం మాట్లాడినా దర్యాప్తు సంస్థలను ప్రభావితం చేస్తున్నానని అంటారని, అందుకే ఈ విషయంలో మాట్లాడడం లేదని అన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. సందర్భాన్ని బట్టి ముఖ్యమంత్రి కేసీఆర్, దర్యాప్తు సంస్థలు దీనికి సంబంధించిన సమాచారాన్ని వెల్లడిస్తాయన్నారు. అందుకనే ఈ విషయంలో తొందరపాటు వ్యాఖ్యలు చేయొద్దని పార్టీ నేతలకు చెప్పానన్నారు.

ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ యాదగిరిగుట్టలో ప్రమాణం చేయడంపై కేటీఆర్ స్పందిస్తూ.. ప్రమాణాలతో సమస్యలు పరిష్కారమైపోతే పోలీస్ స్టేషన్లు, కోర్టులు, చట్టాలు ఎందుకని ప్రశ్నించారు. రేపిస్టులకు దండలేసి ఊరేగించిన బీజేపీకి చెందిన నాయకులు చేసే ప్రమాణాలకు విలువ ఎక్కడ ఉంటుందన్నారు. అమిత్ షా చెప్పులు మోసిన చేతులతో దేవుడ్ని తాకడం పాపమని, అందుకనే ఆలయాన్ని సంప్రోక్షణ చేయాల్సి ఉంటే చేయాలని వేదపండితులను కోరుతున్నట్టు కేటీఆర్ కోరారు.

# మునుగోడులో కేఏ పాల్ వెరైటీ ప్రచారం

-మొదటిపేజీ తరువాయి

కష్టాలు తప్పడం లేదని కేఏ పాల్ ఆరోపించారు. డిగ్రీ, పీజీలు చదివినా ఉద్యోగాలు లేకపోవడంతో చాలా మంది గొర్రెలు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. ఉప ఎన్నికలో తనకు ఓటేస్తే.. గ్రామానికి ఇరవై మందికి చొప్పున ఉద్యోగం ఇస్తానంటూ నాంపల్లి మండలంలో ప్రచారం చేశారు.

# ఏ తప్పూ చేయనప్పుడు సీబీఐ అంటే భయమెందుకు?

-మొదటిపేజీ తరువాయి



తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సీబీఐని చూసి ఎందుకు భయపడుతున్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం బయటపెట్టిన జీవో 51 పై ఆమె స్పందించారు. ఏ తప్పు చేయనప్పుడు భయపడాల్సిన అవసరం ఏముందని ముఖ్యమంత్రిని నిలదీశారు. సీబీఐకి గతంలో ఇచ్చిన సమ్మతిని ఎందుకు ఉపసంహరించుకున్నారని, ఆగస్టులో విడుదల చేసిన జీవోను ఇప్పటి దాకా రహస్యంగా ఎందుకు ఉంచాల్సి వచ్చిందని డీకే అరుణ ప్రశ్నించారు.
రాష్ట్రాన్ని దోచుకోకుంటే, పేదల భూములను ధరణి పేరుతో కబ్జా చేయకుంటే కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ అంటే అంత ఉలికిపాటెందుకని డీకే అరుణ అన్నారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి చేసే ప్రయత్నాలు ఇకపై సాగవని చెప్పారు. జీవో 51 జారీ చేసి కేసుల నుంచి తప్పించుకోవచ్చని అనుకోవడం అమాయకత్వమేనని డీకే అరుణ పేర్కొన్నారు. తప్పు చేసి, ప్రజల సొమ్మును కాజేసిన వాళ్లు ఎక్కడ దాక్కున్నా బయటకు తీసుకొస్తామని డీకే అరుణ చెప్పారు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. రాష్ట్రంలో సీబీఐకి నో ఎంట్రీ

-మొదటిపేజీ తరువాయి

**గతంలోనే రద్దు ఆలోచన?**
తెలంగాణలోకి సీబీఐ ప్రవేశాన్ని అడ్డుకోవాలనే నిర్ణయంపై ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలోనూ ఆలోచనలు చేసినట్లు అధికారవర్గాల సమాచారం. దీనిపై సలహాలు, సూచనలూ ఆయన స్వీకరించారని చెప్పారు. ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో వివిధ కేసులకు సంబంధించి సీబీఐ అధికారులు విస్తృతంగా దాడులు చేస్తున్న విషయం తెలిసిందే! ఈ నేపథ్యంలో సీబీఐకి గతంలో ఇచ్చిన సాధారణ సమ్మతిని తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకోవడం చర్చనీయాంశంగా మారింది.

**ఎందుకీ అనుమతి..**
ఢిల్లీ అవినీతి నిరోధక చట్టం-1988, ఐపీసీలోని పలు సెక్షన్ల ప్రకారం.. ఒక్క ఢిల్లీ మినహా మిగతా ఏ రాష్ట్రంలోనూ సీబీఐకి నేరుగా దర్యాప్తు చేసే అధికారంలేదు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సాధారణ సమ్మతి(జనరల్ కన్సెంట్) తోనే కేసు విచారణను చేపట్టవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాల సమ్మతిని ఈ చట్టం తప్పనిసరి చేసింది. గతంలో సమ్మతి తెలిపి ఆ తర్వాత ఉపసంహరించుకున్న రాష్ట్రాలు చాలానే ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్ లోనూ 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం సీబీఐకి ఇచ్చిన జనరల్ కన్సెంట్ ను ఉపసంహరించుకుందని అధికార వర్గాలు వెల్లడించాయి.

# పాదయాత్రలో చిన్నారులతో రాహుల్ గాంధీ పరుగు పందెం.. వెంట పరుగెత్తిన రేవంత్ రెడ్డి

- తెలంగాణలో కొనసాగుతున్న భారత్ జోడో యాత్ర
- ఐదో రోజులో భాగంగా ఈ ఉదయం జడ్చర్లలో యాత్ర ప్రారంభం
- చిన్నారులతో కలిసి కాసేపు రన్నింగ్ చేసిన రాహుల్ గాంధీ



భారత్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పాదయాత్ర ప్రస్తుతం తెలంగాణలో కొనసాగుతోంది. రాష్ట్రంలో ఐదో రోజు యాత్రలో భాగంగా ఆదివారం ఉదయం జడ్చర్లలో రాహుల్ పాదయాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులందరినీ ఉత్తేజ పరిచారు. యాత్రలో నడుస్తున్న రాహుల్ వద్దకు కొంతమంది చిన్నారులు వచ్చారు. ఇంతలో మనం పరుగెడదామా.. రెడీ వన్ టు త్రీ అంటూ ఆయన రన్నింగ్ మొదలు పెట్టారు. రాహుల్ ను చూసి పక్కనే ఉన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా పరుగు అందుకున్నారు. మిగతా నాయకులు, భద్రతా సిబ్బంది కూడా పరుగెత్తారు. అలా కొద్దిదూరం వెళ్లిన తర్వాత పరుగు ఆపిన రాహుల్ మళ్లీ నడవడం కొనసాగించారు. రాహుల్ పరుగెత్తడం చూసి అక్కడున్నవాళ్లంతా కేరింతలు కొట్టారు. రాహుల్ ఈ రోజు 22 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సాయంత్రం ఆయన షాద్‌నగర్‌లోని సోలిపూర్ జంక్షన్ వద్ద సభలో పాల్గొంటారు. నవంబర్ ఏడో తేదీ వరకు తెలంగాణలో రాహుల్ పాదయాత్ర కొనసాగుతుంది. రాష్ట్రంలో మొత్తం 375 కి.మీ నడుస్తూ 19 అసెంబ్లీ, 7 పార్లమెంట్ నియోజకవర్గాలను రాహుల్ కవర్ చేయనున్నారు. నవంబర్ 4న యాత్రకు ఒకరోజు విరామం ఇస్తారు. రాష్ట్రంలో పాదయాత్ర జరిగే సమయంలో రాహుల్ గాంధీ క్రీడా, వ్యాపార, సినీ రంగాలకు చెందిన ప్రముఖులతో సహా మేధావులు, వివిధ సంఘాల నాయకులతో సమావేశమవుతారు. కాగా, భారత్ జోడో యాత్ర సెప్టెంబర్ 7న కన్యాకుమారి నుంచి ప్రారంభమైంది.

# ఎమ్మెల్యేకు ఫోన్ చేసి రాజీనామా చేయమన్న వ్యక్తికి బెదిరింపులు



మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి ఫోన్ చేసి, రాజీనామా చేయమని కోరిన వ్యక్తిని టీఆర్ఎస్ నేతలు బెదిరించారు. రాజీనామా చేయమన్న వ్యక్తికి ఇవాళ ఫోన్ చేసి..ఎక్కడ అభివృద్ధి జరగలేదో చెప్పమని తిట్టారు. మాతో పెట్టుకుంటే నీ సంగతి చూస్తామంటూ హెచ్చరించారు. సదరు బెదిరింపు కాల్ ఎమ్మెల్యే అనుచరుల పనే అంటూ అనుమానాలు కలుగుతున్నాయి.
మెదక్? జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామానికి చెందిన స్వామి అనే వ్యక్తి శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి ఫోన్? చేశాడు. మునుగోడు ఉప ఎన్నిక జరుగుతున్న తీరు, అక్కడ ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి మాట్లాడారు. మునుగోడు మాదిరిగానే మెదక్? నియోజకవర్గం కూడా అభివృద్ధి కావాలంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని పద్మాదేవేందర్?రెడ్డిని కోరాడు.
ఈ ఆడియో కాల్ లోకల్ గా షేర్ చేయడంతో వైరల్ అయింది. మీడియాలో కూడా రావడంతో హాట్ టాపిక్ గా మారింది. దీంతో భయాందోళనకు గురైన కాట్రియాల గ్రామస్తుడు స్వామికి బెదిరింపులు మొదలయ్యాయి. కాట్రియాల గ్రామంలోని సెంటర్లోకి రమ్మంటూ ఫోన్ చేసి బెదిరించారు. "నువ్వెంతా.. నీ తాకత్ ఎంత.. మాతో పెట్టుకుంటే నీ సంగతి చూస్తాం" అంటూ బూతులు తిట్టారు. పద్మాదేవేందర్ రెడ్డికి క్షమాపణ చెబుతూ మెస్సేజ్ చేయమని ఒత్తిడి చేశారు.

# రాజగోపాల్ రెడ్డి అమ్ముడు పోవడం వల్లే మునుగోడుకు ఉప ఎన్నిక

- కాంట్రాక్ట్ విషయం స్వయంగా తనే చెప్పాడన్న మంత్రి
- నేతలను బెదిరించి పార్టీలో చేర్చుకోవడం బీజేపీకి అలవాటేనన్న కేటీఆర్
- బీఆర్ ఎస్ ను అడ్డుకోవడానికి కుట్రలు చేస్తోందని ఆరోపణలు



కేంద్రంలోని అధికార బీజేపీకి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అమ్ముడు పోవడం వల్లే మునుగోడు నియోజకవర్గానికి ఉప ఎన్నిక వచ్చిందని మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి భారీ కాంట్రాక్టు దక్కించుకున్నాకే రాజగోపాల్ రెడ్డి పార్టీ మారారని చెప్పారు. అత్యంత సన్నిహితుడైన అదానీని కూడా కాదని రాజగోపాల్ రెడ్డికి కాంట్రాక్టు ఇవ్వడం వెనకున్న ఉద్దేశాన్ని అర్థం చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు. కాంట్రాక్టు దక్కిన విషయం స్వయంగా రాజగోపాల్ రెడ్డి కూడా అంగీకరించారని తెలిపారు. సొంత ప్రయోజనాలే తప్ప మునుగోడు నియోజకవర్గాన్ని ఆయన ఏనాడూ పట్టించుకోలేదని కేటీఆర్ విమర్శించారు. మునుగోడులో ఎలాగైనా గెలవాలన్న ఉద్దేశంతో బీజేపీ పెద్దలు కోట్లకొద్దీ నోట్లకట్టలను పంపుతున్నారని ఆరోపించారు. అయినా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమదృష్టితో అభివృద్ధి చేసిన తమకే ప్రజలు పట్టం కడతారని మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.
ప్రతిపక్ష పార్టీల నేతలను కేసులు, విచారణ సంస్థల దాడులతో బెదిరించడం, ఆపై పార్టీలో చేర్చుకుని అప్పటికే ఉన్న కేసులను కూడా కొట్టేయించడం బీజేపీ నైజమని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. సీఎం రమేష్, సుజనా చౌదరిపై కేసులు పెట్టారని, బీజేపీలోకి వెళ్లగానే వారిపై కేసులు మాయం అయ్యాయని గుర్తు చేశారు. బీఆర్ఎస్‌ను అడ్డుకునేందుకే బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. రాజకీయాల్లో పార్టీలు మారడం సహజమేనని, మంచి భవిష్యత్తు కావాలనుకునే నేతలు టీఆర్ఎస్ లోకి వస్తారని కేటీఆర్ చెప్పారు. బెదిరింపులకు భయపడే నేతలు బీజేపీలోకి వెళతారని అన్నారు.
నోటికొచ్చినట్లు మాట్లాడడమే తప్ప మోదీ ప్రభుత్వం తెలంగాణకు చేసిందేంటని అడిగితే రాష్ట్రంలోని బీజేపీ నేతలు జవాబివ్వలేరని మంత్రి కేటీఆర్ విమర్శించారు. గత ఐదు నెలల కాలంలో గుజరాత్ కు కేంద్రం ఇచ్చిన అభివృద్ధి నిధులు రూ.లక్ష కోట్లని కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో వరదల వల్ల భారీగా ఆస్తి నష్టం జరిగినా కేంద్రం ఒక్క పైసా కూడా ఇవ్వలేదని చెప్పారు. తెలంగాణలో ఫ్లోరోసిస్ లేకుండా చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

# రాజగోపాల్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలి



నల్లగొండ : తన స్వార్థం కోసం ఉప ఎన్నికను తీసుకొచ్చిన బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. చండూరు మండలం బంగారిగడ్డలో నిర్వహించిన టీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభలో తమ్మినేని వీరభద్రం పాల్గొని ప్రసంగించారు. ఏడాది తర్వాత జరగాల్సిన ఎన్నికలు ఇప్పుడు ఎందుకు వచ్చాయి? అని ఆయన ప్రశ్నించారు. ఈ నాలుగేండ్ల కాలంలో ప్రభుత్వం అభివృద్ధికి సహకరించలేదు కాబట్టి.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానని చెబుతున్నాడు. నియోజకవర్గ అభివృద్ధికి మాత్రమే ఈ నిర్ణయం తీసుకున్నానని చెబుతున్నాడు.
ఇది వాస్తవం కాదు. వాస్తవం ఏంటంటే.. బీజేపీ అధిష్టానం ఢిల్లీ నుంచి సాగించిన కుట్ర ఫలితంగా ఈ ఎన్నిక వచ్చింది. రాజగోపాల్ రెడ్డికి రూ. 22 వేల కోట్ల కాంట్రాక్ట్ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. కానీ రూ. 18 వేల కోట్ల కాంట్రాక్ట్ ఇచ్చారని రాజగోపాల్ రెడ్డినే ఒప్పుకున్నారు. అంటే ఆయనకు బీజేపీ కాంట్రాక్ట్ ఇచ్చినందుకే రాజీనామా చేశానని చెప్పకనే చెప్పారు రాజగోపాల్ రెడ్డి.
పార్టీలు మారితే నష్టం లేదు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయకముందే.. బీజేపీ వద్ద గత మూడేండ్ల నుంచి అక్రమ సంబంధం పెట్టుకున్నాడట. ఇలాంటి అవినీతిపరులను, స్వార్థపరులను చిత్తుచిత్తుగా ఓడించాలి. బీజేపీ ఒక దుర్మార్గమైన పార్టీ. రాష్ట్రాల హక్కులను కాలరాస్తుంది. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని సర్వనాశనం చేస్తోంది బీజేపీ పార్టీ. అనేక మతాలు, కులాల వారు కలిసిమెలిసి జీవిస్తున్నారు. హిందువులు మాత్రమే ఈ దేశంలో ఉండాలని తప్పుడు సిద్ధాంతాన్ని బీజేపీ ముందుకు తీసుకొస్తుంది. ప్రజాస్వామ్యాన్ని బీజేపీ పార్టీ నిలువునా పాతరేస్తుంది అని తమ్మినేని వీరభద్రం మండిపడ్డారు.

## వేరే పార్టీలో గెలిచిన వారిని మీ పార్టీలో చేర్చుకోలేదా?:

# కేసీఆర్ ను ప్రశ్నించిన కిషన్ రెడ్డి



చండూరులో సీఎం కేసీఆర్ ప్రసంగంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ మాట్లాడిన తీరు చూస్తే అభద్రతాభావం, అపనమ్మకం కనిపించిందని అన్నారు. పరోక్షంగా కేసీఆర్ ఓటమిని అంగీకరించారని వ్యాఖ్యానించారు.
చండూరులోనూ కేసీఆర్ పాత రికార్డునే ప్లే చేశారని విమర్శించారు. ఆరోపణలు, హామీలకు సంబంధించి కేసీఆర్ మాట్లాడినవన్నీ అవాస్తవాలేనని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. వేరే పార్టీ గుర్తుపై గెలిచిన వారిని మీ పార్టీలో చేర్చుకున్నారు అని ఆరోపించారు. ఫిరాయింపుదారులకు కేరాఫ్ అడ్రస్ టీఆర్ఎస్ పార్టీనే అని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ కు ఎందుకు మద్దతు ఇస్తున్నారో వామపక్షాలు పరిశీలించుకోవాలని హితవు పలికారు.
ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టిన వ్యవహారంపై కిషన్ రెడ్డి స్పందిస్తూ... నలుగురు హీరోలని కేసీఆర్ చెబుతున్న నేతలు పార్టీ ఫిరాయించినవారేనని వెల్లడించారు. ఈ కేసు ఎఫ్ఐఆర్ లో డబ్బు విషయం ఎందుకు పొందుపర్చలేదని ప్రశ్నించారు.

# ఫాంహౌజ్ నాయకులు దేశాన్ని ఎలా బాగుచేస్తారు ?



ఫాంహౌజ్?లో ఉండి రాజకీయం చేసేవాళ్లు దేశాన్ని ఎలా బాగుచేస్తారని కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య ప్రశ్నించారు. రాహుల్ గాంధీ యాత్రపై టీఆర్ఎస్?కు మాట్లాడే నైతిక హక్కు లేదని చెప్పారు. ప్రజలు సరైన సమయంలో కేసీఆర్?కు బుద్ధి చెప్తారని తెలిపారు.

**రాహుల్ పాదయాత్ర చారిత్రాత్మకం..**
రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్ర ఈ శతాబ్దంలోనే చారిత్రాత్మకమైందని పొన్నాల లక్ష్మయ్య తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రలో కీలకమైన మూడో ఘట్టమని చెప్పారు. నాడు మహాత్మా గాంధీ చేపట్టిన దండి పాదయాత్ర, ఉప్పు సత్యాగ్రహ యాత్ర స్వాతంత్ర్య పోరాటానికి ఊపునిచ్చిందన్నారు. ఇప్పుడు రాహుల్ యాత్ర కూడా దేశ ప్రజలకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తోందని చెప్పారు.

**స్వాతంత్ర్యం కోసం బీజేపీ పోరాడిందా..?**
రాహుల్ గాంధీ పాదయాత్రపై బీజేపీకి మాట్లాడే అర్హత లేదని పొన్నాల లక్ష్మయ్య మండిపడ్డారు. బీజేపీ నాయకులు స్వాతంత్ర్యం కోసం పోరాడారా..? మూడు రంగుల జెండా పట్టుకుని తిరిగారా అని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం రాక ముందుకు దేశం సంపన్న దేశంగా ఉండేదని.. ఇప్పుడు దేశం అప్పుల పాలు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విభజించాలి.. పాలించాలి పరిపాలనలోకి రావాలి అనేది ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఉద్దేశమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని 100 రోజుల్లో తెరిపిస్తామని చెప్పిన హామీ ఏమైంది

ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని 100 రోజుల్లో తెరిపిస్తామని చెప్పిన హామీ ఏమయ్యిందని టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. బంగారు తెలంగాణలో ఫ్యాక్టరీ మూతపడుతుంటే చూస్తూ ఊరుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ బతికి ఉంటే నిజాం షుగర్స్ ప్రభుత్వపరం అయ్యేదని చెప్పారు. సీఎం కేసీఆర్ ప్రజలకు చేసిందేమీ లేదని కోరుట్ల టౌన్ లో నిర్వహించిన బహిరంగ సభలో షర్మిల అన్నారు. షుగర్ ఫ్యాక్టరీ తెప్పించకపోతే ఉరివేసుకుంటానన్న స్థానిక ఎమ్మెల్యే ఇప్పుడు ఏమయ్యారని ప్రశ్నించారు. పదవిని అనుభవిస్తున్న వారు ప్రజలను ఎందుకు పట్టించుకోవడం లేదని ఆమె మండిపడ్డారు.
కేసీఆర్ పాలనలో పేదవాడికి గౌరవం లేకుండా పోయిందని షర్మిల వ్యాఖ్యానించారు. వైఎస్సార్ నగరబాట ద్వారా కోరుట్లకు వచ్చారని.. ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండాలని ఫిల్టర్ బెడ్ కట్టించారని చెప్పారు. ఫిల్టర్ బెడ్ ను ప్రారంభిస్తే వైఎస్సార్ కి పేరు వస్తుందని దానిని ప్రారంభించకుండా వదిలేశారని విమర్శించారు సింపతీ కోసం ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.

# కోమటిరెడ్డికి ఈసీ షాక్.. అక్రమ నగదు బదిలీపై నోటీసు..!

-మొదటిపేజీ తరువాయి

రూ.5.24 కోట్ల నగదు లావాదేవీలపై సోమవారం సాయంత్రం నాలుగు గంటల్లోగా సమాధానం చెప్పాలని ఆ నోటీసుల్లో ఈసీ స్పష్టం చేసింది. ఈ విషయమై సమాధానం ఇవ్వకుంటే తగు నిర్ణయం తీసుకుంటామని హెచ్చరించింది.సుశీ ఇన్ఫ్రా అండ్ మైనింగ్ లిమిటెడ్ కంపెనీ నుంచి మునుగోడులోని పలువురు వ్యక్తులు, సంస్థలకు కోమటి రెడ్డి రాజగోపాల రెడ్డి నగదు బదిలీ చేసినట్లు ఈసీకి ఆధారాలతో టీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. బ్యాంకుల నుంచి విత్ డ్రా చేసి ఓటర్లకు పంచడానికే ఈ నగదు బదిలీ చేశారని ఆ ఫిర్యాదులో టీఆర్ఎస్ పేర్కొంది.కోమటి రెడ్డి అక్రమంగా నగదు బదిలీ చేశారని వచ్చిన ఆరోపణలపై నోటీసులు ఇచ్చినట్లు ఈసీ తెలిపింది. తాము జారీ చేసిన నోటీసులను ఆలస్యం లేకుండా రాజగోపాల్ రెడ్డికి అంద జేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో), మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులను ఆదేశించింది.

# అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయండి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ జిల్లా బయ్యారం:...నవంబర్ 1నుండి 9వరకు అమరవీరుల సంస్మరణ సభలను గ్రామగ్రామాన జరపాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
భూమి కోసం. భుక్తి భుక్తికోసం భారతదేశ విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో మృత్యువును ముద్దాడిన వీర కిశోరాలు .జనం కోసం రణం చేసినోళ్లు. రాజ్య హింసలో రాలిన వాళ్లు .చీకటిని చీల్చే నోళ్లు .పండు వెన్నెలను పంచిపెట్టిన నోళ్లు .ఉద్యమానికి ఊపిరి ఊదిన నోళ్లు ఎర్రజెండాకు .ఎరుపు దిద్ది నోళ్లు .లాఠీలు లేచిన తూటాలు పేల్చిన మాట తప్పలేదు. మడమ తిప్పలేదు వర్గ పోరుతో నే విజయం తథ్యమని .కమ్యూనిజం ఒకశాశ్వత సత్యమని పేదల రాజ్యం కై భారత విప్లవోద్యమంలో ఎందరో వీర వనితలు. ధీరోదాత్తులు తమ విలువైన నిండు ప్రాణాలను బలిదానం చేశారని అన్నారు.. అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రతిఘటన విప్లవోద్యమంలో ముందుకు సాగినప్పుడు మాత్రమే అమరవీరులకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు .మతోన్మాద బీజేపీఫాసిస్టు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఐక్య ప్రతిఘటనోద్యమాల ద్వారా తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు .



# ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోతే హైకోర్టును ఆశ్రమిస్తాం

- ఇబ్రహీంపట్నం బస్ స్టాప్ లోకి రోజుకి వేల మంది రాకపోకలు సాగిస్తారు
- బస్సులు లోపలికి వెళ్లే ప్రదేశంలో షెడ్ల నిర్మాణానికి డీఎం అనుమతి
- అప్పటి ఇంజనీరింగ్ అధికారులు ముందు జాగ్రత్తతోనే 10నుండి 12ఫీట్స్ వదిలి నిర్మించినారు
- రోడ్డు ఇరికిగా ఉండటం వలన ప్రమాదాలు జరుగుతాయి దీనికి పూర్తి బాధ్యత అధికారులదే



ఇబ్రహీంపట్నం బస్సు స్టాండ్ వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాణిజ్య సముదాయంలు గత 18 సంవత్సరాల క్రితమే టెండర్ నోటిఫికేషన్ ద్వారా వేలం వేసిన సముదయాలను కొంత మంది తీసుకోని జీవన ఉపాధి కొనసాగిస్తునారు. బస్సు లోపలికి వచ్చే, బయటికి వెళ్లే రోడ్డు పక్కన అప్పటి ఇంజనీరింగ్ అధికారులు 10నుండి 12ఫీట్స్ వదిలి నిర్మించినారు.కానీ ఈ మధ్యలో ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ బహిరంగ ప్రకటన చేయకుండా బస్సు లోపలికి వచ్చే రహదారి పై ఖాళీ స్థలానికి షెడ్డు నిర్మాణానికి డిఎం అనుమతి ఇచ్చినట్లు తెలుస్తుంది.అదే జరిగితే వందలాది మంది విద్యార్థులు, ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది.ఇట్టి విషయం పై ఇప్పటికే టిఎస్ఆర్టిసి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ,జిల్లా కలెక్టర్, హైదరాబాద్ రీజినల్ మేనేజర్ కి పిర్యాదు చేయండి జరిగింది.గత 14రోజుల క్రితమే సంబందించిన అందరికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని పిర్యాదు దారు కర్రే శశిధర్ అవసరం అయితే హైకోర్టు ను ఆశ్రస్తామన్నారు.

## నిప్పులవాగు తెలంగాణ ఉద్యమ పాట సంకలన సంపాదకులు ప్రముఖ కవి అందెశ్రీ ని సన్మానించిన జనగామ కవులు ఆవిష్కరణ




నిప్పులవాగు తెలంగాణ ఉద్యమపాట సంకలనం సంపాదకులు ప్రజాకవి అందెశ్రీని జనగామ కవులు ఆదివారం ఆవిష్కరణ సందర్భంగా ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ లోని సుందరయ్య కళానిలయం ఆడిటోరియంలో జరిగిన ఈ సంకలనం ఆవిష్కరణ కార్యక్రమంలో జనగామ నుండి జనగామ రచయితల సంఘం, అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి, జి.వై.గిరి ఫౌండేషన్,
జనగామ జిల్లా చైర్మన్ జి.కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక వ్యవస్థాపకులు పెట్లోజు సోమేశ్వరాచారి, పొట్టబత్తిని భాస్కర్,టిపా అధ్యక్ష, కార్యదర్శులు తొలుపునూరి రామచంద్రం, చిలుమోజు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నూతన కాపు సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రాధాకృష్ణ.





కుత్బుల్లాపూర్ నియోజిక వర్గంలోని నూతన కాపు సంఘం అధ్యక్షతను సంఘం సభ్యులు ఎన్నుకొవడం జరిగింది.అధ్యక్షులుగా వి.వి.యస్ మూర్తి. ఎన్నికకు కాగా ఉపాధ్యక్షులుగా కసా రాధాకృష్ణ.సలహాదారులు.లింగం రవి. జాద్రల్ సెక్రటరి అడపా శేఖర్.ట్రేసీరర్.పరమేష్.అర్గనేజర్ సెక్రటరి.ఐలా నాగేశ్వర్ రావు.లు ఎన్నికై సంఘం పెద్దల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసారు.వారు మాట్లాడుతూ సంఘం బలోపేతం కోసం తాము కష్టపడుతామని రానున్న రోజుల్లో కాపు సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని వారన్నారు.తమ పై నమ్మకంతో సంఘం పెద్దలు అప్పగించిన ఒధాలను కాపాడుకొని నమ్మకాన్ని మమ్ము చేయకుండా బాధ్యతలు నిర్వహిస్తామని సంఘం పెద్దల సమక్షలో ప్రమాణం చేసారు.ఈ సమావేశంలో సంఘం పెద్దలు తదితరులు పాలొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం






కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని వివిధ గ్రామాలలో, పిట్లం, అన్నారం, చిల్లర్గి, కుర్తి, రాంపూర్, గ్రామాలలోవరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పిట్లం ఎంపీపీ కవిత విజయ్, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శపథంరెడ్డి, ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రైవేట్ వ్యక్తులను నమ్మి మోసపోవద్దని వారు అన్నారు సందర్భంగా వరికి మద్దతు ధర ఫస్ట్ గ్రేడ్ 2060 సెకండ్ గ్రేడ్ 2040గాను వరి ధాన్యానికి మద్దతధర ప్రభుత్వం కల్పిస్తుందని కావున ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యాన్ని రైతులు విక్రయించాలని వారు అన్నారు అనంతరం ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నరస గౌడ్ తెరాస పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రహమతుల్లా వైస్ చైర్మన్ పుట్టి రాములు సి ఇ ఓ సంతోష్ రెడ్డి సొసైటీ డైరెక్టర్లు తెరాస పార్టీ నాయకులు షఫీ కోఆప్షన్ మెంబర్ తెరాస పార్టి కార్యకర్తలు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యం.. చికిత్స పొందుతూ వ్యక్తి మృతి





హయత్ నగర్,వైద్యుల నిర్లక్ష్యం కారణంగా చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన హాయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం. యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలం, భీమనపల్లి గ్రామానికి చెందిన గిరమోని ఆంజనేయులు (50), భార్య యశోద, కుమారులు అజయ్, విగ్నేశ్వర్, తరుణ్ లు ఉన్నారు. ఆంజనేయులు వృత్తిరీత్యా వీఆర్ఏగా పనిచేస్తున్నాడు. ఈనెల 21న వృత్తిలో భాగంగా తన బైకుపై వస్తుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి కింద పడిపోయాడు. ఈ ఘటనలో ఆంజనేయులు తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం హయత్ నగర్ లోని మ్యాక్సి క్యూర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆదివారం ఉదయం ఆంజనేయులు మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఆంజనేయులు మృతి చెందినట్లు ఆరోపిస్తూ ఆందోళన చేపట్టారు. ఆందోళనకారులతో ఆస్పత్రి యాజమాన్యం చర్చించడంతో సమస్య సద్దుమణిగింది. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు.

# హాస్పిటల్ విద్యార్థులకు ఆధార్ అనుసంధానం



జనగామ జిల్లా లోని వసతి గృహ విద్యార్థిని విద్యార్థులకు ఆధార్ అనుసంధానం కొరకు ప్రభుత్వం ప్రత్యేకం గా స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసిందని జనగామ ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దుర్గా రావు తెలిపారు. ఆదివారం మండలకేంద్రంలో ని ఎస్సీ బాలికల వసతి గృహంలో జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ ఆయన సందర్శించారు
ఈ సందర్భంగా జిల్లా మేనేజర్లు రాకేష్ శర్మ రాజు ల తో కలిసి స్థానిక పాత్రికేయులతో మాట్లాడారు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల అనుసారం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వసతి గృహాల వద్ద దేశగాని నాగరాజు విద్యార్థులకు ఉచితంగా బయోమెట్రిక్ అప్డేట్ ఫోటో మార్పు ఫోన్ నెంబర్ లింకు చేస్తున్నామని ఆయన తెలిపారు
విద్యార్థులు ఆధార్ కార్డు కలిగి ఉంటే చాలని ఆధార్ ఎన్రోల్మెంట్ ఫారం ఉచితం గా ఇచ్చి ఎలాంటి రుసుము స్వీకరించ కుండ ఉచితంగా చేస్తున్నామన్నరు ఈ కార్యక్రమం లో స్థానిక హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నిర్మల పాల్గొన్నారు,


# సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం బహిరంగ సభ



ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో వున్న భూ రెజిస్ట్రేషన్ సమస్య ఎల్బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కృషి తో పరిష్కారం కానుంది.ఈ జీవోను తెరాస వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక, ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ బుధవారం (02/11/2022) రోజున సాయంత్రం 04.00 గంటలకు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం నందు జరిగే బహిరంగ సభలో ప్రకటన చేయుచున్నారు. దానిలో భాగంగా ఈ రోజు సుధీర్ రెడ్డి నివాసంలో జీ. హెచ్.ఎం.సీ,ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ అధికారులచే సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్బినగర్ జోనల్ కమిషనర్ పంకజ, డిప్యూటీ కమిషనర్లు సురేందర్ రెడ్డి, మారుతి దివాకర్,కృష్ణయ్య,ఎల్.బి.నగర్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీధర్ రెడ్డి,ఎల్బినగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందివేత

## నందివనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ వర్త్యావత్ రాజునాయక్



నందివనపర్తి గ్రామ ప్రజలకు ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా సహాయం చేయడంలో ముందుంట అని గ్రామ మాజీ సర్పంచ్ వర్త్యావత్ రాజునాయక్ మరో సారి తన మంచి మనసును చాటుకున్నారు. గ్రామానికి చెందిన మూలి మల్లమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గత శనివారం రోజున తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న రాజునాయక్ ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేద ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చిన ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.

# జిఎస్టికి వ్యతిరేకంగా నరేంద్ర మోడీకి పోస్టర్ కార్డు రాస్తూ నిరసన తెలియజేసిన చైర్మన్ బాలరాజు



మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండల కేంద్రంలో చేనేత కార్మికుడు గంజి వెంకటేశం ఇంటి వద్ద చేనేత మీద కేంద్ర బీజేపీ ప్రభుత్వం విధించిన జీఎస్టీని వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి పోస్ట్ కార్డ్ రాసి చౌటుప్పల్ కేంద్రం లో గల తపాలా కార్యాలయంలో పోస్ట్ కార్డును వేసి నిరసన తెలియజేసిన రాష్ట్ర షీప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్.ఈ కార్యక్రమంలో గంజి వెంకటేశం చేనేత కార్మికుడు,జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు అయోధ్య యాదవ్ ఉడుత శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

# బ్రాహ్మణ పెల్లి సీసీ రోడ్డు ప్రారంభం.

● ఆకస్మికంగా అంగన్వాడి కేంద్రాలను, కస్తూరిబా గాంధీ గురుకుల బాలికల విద్యాలయం తనకి.





గూడూరు మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీలో మండల జెడ్పిటిసి సుచిత్ర బాలు నాయక్ సిసి రోడ్లను ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలను మరియు కస్తూరిబా గాంధీ గురుకుల బాలికల విద్యాలయం ఆకస్మికంగా తనకి చేపట్టి విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు సరైన పద్ధతిలో ఉన్నాయా లేవా అని విద్యార్థులను అడిగి తెలుసుకుని వారికి కావాల్సిన ఆహార సదుపాయాలు అందిస్తున్నారా లేదా అన్న విషయం విద్యార్థులతో కలిసి భోజనం చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు జెడ్పిటిసి సుచిత్రతో మేము భోజనం చేసేటప్పుడు కోతులు ఆకస్మికంగా మాపై దాడి చేయడం జరుగుతుందని, కాలకృత్యాలు తీసుకునే టైం లో కోతుల బెడద ఎక్కువగా ఉందని సుచిత్రతో విద్యార్థుల కోడు విల్లభుచుకున్నారు. అదేవిధంగా జెడ్పిటిసి సుచిత్ర విద్యార్థుల విద్యా బోధన ఎలా ఉంది అని వారికి ప్రశ్నలు వేసి అడిగి తెలుసుకుని విద్యా బోధన పట్ల ఉపాధ్యాయులు కూడా సమయానుకూలంగా బోధన కల్పించాలని,సరైన సమయానికి రావాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వడం జరిగింది.కస్తూరిభా గాంధీ గురుకుల బాలికల విద్యాలయం ప్రహరీ గోడ చుట్టూ వైరింగ్ ఫెన్సింగ్ వేయడం కొరకు మహబూబాబాద్ జిల్లా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తో మాట్లాడి విద్యార్థులకు కావాల్సిన వసతులు అతి త్వరలో అందిస్తామని విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది. ఏ విషయంలోనైనా సరే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన కూడా ప్రత్యక్షంగా నాకు సమస్యను వివరించవచ్చని జెడ్పిటిసి సుచిత్ర బాలునాయక్ విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పునేం.యాకయ్య, వార్డ్ మెంబర్ కామగని యాకయ్య, ముత్యం. శ్రీను,పిటి రజిత,లెక్చరర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో భారత్ జోడో యాత్ర. వాల్ పోస్టల్ ఆవిష్కరణ.



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ మొదలుపెట్టిన భారత్ జోడోయాత్రలో గూడూరు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు మండల నాయకులు అందరూ కలిసి పాల్గొని భారతీయుడు యాత్రలో ముందుండి విజయవంతం చేయాలని గూడూరు మండలం పిలుపునివ్వడం జరిగింది. రాహుల్ గాంధీ మన తెలంగాణలో భారత్ జోడో యాత్ర కొనసాగిస్తున్న సందర్భంగా భారత్ జోడో యాత్రలో మనం కూడా అడుగులేసే సమయం వచ్చింది. మన పిసిసి అధ్యక్షుల పిలుపుమేరకు రేపు ఉదయం 3 గంటలకు అన్ని గ్రామ పంచాయతీల వారు మండల కేంద్రానికి చేరుకొని మనకు కేటాయించిన వాహనాలలో హైదరాబాద్ చేరుకొని భారత్ జోడో యాత్రలో మన వంతుగా మనం కూడా యాత్రను కొనసాగిద్దాం. ఈరోజు గూడూరు మండల అధ్యక్షులు కత్తి స్వామి అన్ని గ్రామ పంచాయతీల కు గ్రామ పార్టీ అధ్యక్షులకు పిలుపునివ్వడం జరిగింది కాబట్టి మిత్రులారా మీరు సమయం వృధా చేయకుండా రేపు ఉదయం 3 గంటలకు గూడూరు మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ కు వస్తే మిమ్మల్ని అందరిని హైదరాబాద్ తీసుకపోవడం జరుగుతుంది కాబట్టి అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ గూడూరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నూనవత్. రమేష్ ఉప సర్పంచ్ శివరాత్రి సంపత్, మండల ప్రధాన కార్యదర్శి బిరం శ్రీపాల్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు చంటి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి కవితోత్సవం జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో జనగామ కవులు

శ్రీ శ్రీ కళా వేదిక యాదాద్రి జిల్లా శాఖ అధ్వర్యంలో యాదాద్రిలో ఆదివారం జరిగిన "యాదాద్రి కవితోత్సవం జాతీయ శతాధిక కవి సమ్మేళనం" జనగామ నుండి కవులు పాల్గొని కవిగానం చేశారు. శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నిర్వహణ సారథ్యంలో కొనసాగిన కవి సమ్మేళనంలో అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి కొట్టే శ్రీలత, ప్రచార కార్యదర్శి జి.కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరి పెట్లోజు సోమేశ్వరాచారి, సహయ కార్యదర్శి అయిలా సోమనర్సింహచారి, ఉపాధ్యక్షుడు చిలుమోజు సాయికిరణ్,గౌరవ సభ్యులు డాక్టర్ వేముల సదానందం, పండిట్ వెంకటరమణ, రంగరాజు ప్రసాద్, అంకాల సోమయ్య, చింత ప్రసాద్, జోగు సుదర్శన్ పాల్గొన్నారు.

# రేపు స్టాలిన్ నగర్ లో జరుగు కామ్రేడ్ ఓంకార్ గారి వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

రేపు స్టాలిన్ నగర్ లో కామ్రేడ్ ఓంకార్ గారి 14వ వర్ధంతి ముగింపు కార్యక్రమం ఘనంగా జరుపుతున్నామని గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ అన్నారు. కార్యక్రమం విజయవంతానికి స్టాలిన్ నగర్ లో ఈరోజు పార్టీ సభ్యులతో ఏర్పడేసిన సమావేశానికి హాజరై మాట్లాడుతూ..వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు,%వీజూ×(ఖ%) వ్యవస్థాపక నేత, అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి 14వ వర్ధంతి సందర్భంగా అక్టోబర్ 17 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా బిసి కులగనన చేపట్టాలి చట్టసభలలో రిజర్వేషన్లు చేయాలి అనే అంశంపై జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా %వీజూ×(ఖ%) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ ఓంకార్ గారి 14వ వర్ధంతి ముగింపు కార్యక్రమం 31/10/2022 నాడు ఉదయం 10 గంటలకు మియాపూర్ పరిధిలోని స్టాలిన్ నగర్ లో ఘనంగా జరుపుతున్నామని మైదం శెట్టి రమేష్ అన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి గారు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి పార్టీ శ్రేణులు హాజరవుతున్నట్లు వివరించారు. సామాజిక న్యాయ ఆలోచనపరులు, సానుభూతిపరులు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.




ఈ సమావేశంలో స్టాలిన్ నగర్ శాఖ కార్యదర్శి నరిశెట్టి గణేష్ సభ్యులు డి శ్రీనివాసులు, అందూరి శంకర్,దారా లక్ష్మి, నిమ్మక నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జోడు యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ



మహబూబాబాద్ జిల్లా బయ్యారం:...దేశ సమైక్యతకు ప్రజాస్వామ్య పరిరక్షణకు కుల, మత, ప్రాంత,బేధాభిప్రాయాలకు అతీతంగా సమస్త జాతిని ఏకం చేసుకుంటూ సాగుతున్న రాహుల్ గాంధీ చెపట్టిన భారత్ జోడో యాత్ర వాల్ పోస్టర్ ను ఆదివారం బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ లో ఈ నెల 23 వ తేదీ నుండి నవంబర్ 7 వ తేదీ వరకు జరిగే భారత్ జోడో యాత్ర కార్యక్రమాన్ని పు రష్కరించు కొని బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది తెలంగాణ లో జరుగు భారత్ జోడో యాత్ర ను జయప్రదం చేయాలని మండల నాయకులు కోరారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంబాల ముసలయ్య. టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్. మండల ఉపాధ్యక్షులు కోడి వీరన్న. ఉప్పలపాడు సొసైటీ డైరెక్టర్ గాడుదుల కేతమల్లు. కిసాన్ మండల అధ్యక్షులు తెలబోయిన లింగయ్య. ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు అజ్మీరా రమేష్. యూత్ కాంగ్రెస్ నాయకులు పొట్ల విద్యాసాగర్. సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాడుదుల లక్షినర్సు పాల్గొన్నారు.

# నవంబర్ లో అఖిలభారత మహాసభలు లోగో ఆవిష్కరణ

మియాపూర్ తాండ్ర రామచంద్రయ్య భావన్ ముందు MCPIU పార్టీ అఖిలభారత మహాసభల లోగో ఆవిష్కరణ సందర్భంగా
నవంబర్ 12 ,13, 14,15 తేదీలలో ఎం సి పి ఐ (యూ) అఖిలభారత మహాసభలో నిర్వహించినునట్లు పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి గారు తుకారాం నాయక్ తెలిపారు. ఈ మహాసభలకు 14 రాష్ట్రాల నుంచి 400 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు అలాగే దేశంలో నెలకొన్న సమస్యలపై వివిధ వామపక్ష ప్రజాసంఘాల పార్టీల జాతియ నాయకులు సహర్ద సందేశం ఇవ్వడానికి హాజరుకానున్నారు అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి మదన్ శెట్టి రమేష్ గ్రేటర్ కమిటీ సభ్యులు రాంబాబు, కర్ర దానయ్య,పల్లె మురళి, అంగడి పుష్ప,విమల,మియాపూర్ డివిజన్ కమిటీ సభ్యులు సుల్తానా,శ్రీలత, లావణ్య,రాములు, తదితరులు పాల్గొన్నారు.




# నూతనంగా వచ్చిన వారికి నియామక పత్రాలు



● ఉద్యమాల పోరాటాల గడ్డ సూర్యాపేట జిల్లా నుండి జర్నలిస్టుల సమస్యలు, హక్కులు సాధించే వరకు పోరాటం ఆగదు

● తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి డిమాండ్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని పోరాటం చేసేందుకు ఏర్పాటు చేయబడిందే తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ అని రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి తెలిపారు సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల కార్యాలయంలో అసోసియేషన్ లో నూతనంగా వచ్చిన వారికి నియామక పత్రాలు అందించి అనంతరం మాట్లాడారు ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులు అందరికి ఇంటి స్థలాలు లేదా ప్రత్యేక డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు
అదేవిధంగా అక్రిడేషన్ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగించాలని కోరారు అసోసియేషన్ ఏర్పాటైన అనతికాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఎంతగానో విస్తరించిందని తెలిపారు టి ఎస్ జే ఏ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై అసోసియేషన్ లో చేరుతున్న వారిని అభినందిస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా అసోసియేషన్ లోకి కొత్తగా చేరిన సూర్యాపేట పట్టణ ఉపాధ్యక్షుడు ఎస్ కే జహీర్ ప్రధాన కార్యదర్శి వెంపటి వరుణ్ కోశాధికారి గుండాల వెంకట్ చివ్వెంల మండల అధ్యక్షుడు దుబ్బ సుధాకర్ వేములపల్లి మండలం అధ్యక్షుడు మేరుగు భరత్ లను నియమిస్తూ నియామక పత్రాలు అందించారు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దూపాటి శ్యాంబాబు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువరన్ ఆచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌసుద్దీన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి దుర్గం బాలు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ మానుకొండ
రాము ఉమ్మడి నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి కొరివి సతీశ్ యాదవ్ సూర్యాపేట
నియోజకవర్గ అధ్యక్షుడు రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛంద సేవకు అవార్డు

● డా.బి.ఆర్ అంబేద్కర్ సేవ రత్న అవార్డు



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన మేరుగుమల్ల రాజ్ గత 3 సం.ల నుండి చేస్తున్న రక్తదానము,సేవ కార్యక్రమాలను గుర్తించి మోత్కూరు మండలం పాటిమట్లకి చెందిన మాతృ దేవో భవ పితృ దేవో భవ వ్యవస్థాపకులు కురిమేటి నవీన్ అధ్వర్యంలో ప్రపంచ ప్రఖ్యాత రక్తదాత సంపత్ కుమార్ చేతుల మీదుగా డా.బి.ఆర్ అంబేద్కర్ సేవ రత్న అవార్డు,శాలువాతొ సత్కరించారు.ఈ సందర్భంగా రాజ్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక విధంగా సేవ చేయాలని కోరుచున్నాను.నవీన్,సంపత్ కుమార్ సార్ లకు నిత్యం సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నాను.

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందివేత

● నందివనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ వర్త్యావత్ రాజునాయక్



యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామ ప్రజలకు ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా సహాయం చేయడంలో ముందుంట అని గ్రామ మాజీ సర్పంచ్ వర్త్యావత్ రాజునాయక్ మరో సారి తన మంచి మనసును చాటుకున్నారు. గ్రామానికి చెందిన మూలి మల్లమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గత శనివారం రోజున తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న రాజునాయక్ ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేద ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చిన ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.

# సాహితి నా జీవితం

గుండెపుడి చైతన్య శర్మ గారి కవిత్వం
సాహితి చిరు నవ్వు నవ్వుతూ ఉంటే నా ఊహ గణలలో నా కలల సుందరి సాహితి లో నవ్వు కనిపించింది కలలను కావ్యాలుగ మలచి కన్నీలను అక్షరలుగా చేసి కవితలు రసుత్తువుంటే నా హృదయ గానం నిన్ను ప్రేమించేల చేసింది నా హృదయంలో నువ్వు శబ్దరత్నాకరంగా వేలసి పదాలను కిరణలుగా చేసి నా కవిత్వనికి ప్రాణం పొసాయి మల్లె పువ్వు లాగా ని జాడ సౌందర్యన్ని చూస్తూ ఉంటే పరలోకంలో మోక్షం వచ్చినట్టుగా కనిపించింది సప్తస్వరాలుగా నిమాటలు వింటుంటే ఇహలోకంలో స్వర్గం కనిపించింది నీ నుదుటిపై కుంకుమ బొట్టు వెలిగి పోతూవుంటే సాహితి సౌందర్య రూపిణిగా కనిపించింది గంధపు చెక్కల లాంటి ని మనసు తో కవిస్తూ వుంటే సప్త లోకాలు కనిపిస్తున్నాయి నెమలి కనులు లాంటి ని నేత్రాలు భూలోకానికి వెలుగు నిస్తున్నాయి ఆరాధనకే ఆరాధ్య దేవత గా వెలిసే నీకు నేను ఇచ్చే కవిత సంపుటిక గుక్క సాగరాన్ని వడగట్టి మంచి నీరు గా మారుస్తున్న కవిత్వం అంటే నాకు చాలా ఇష్టం . గుండెపుడి చైతన్య శర్మఫోన్ నెంబర్ 9603871143

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com